## క్లుప్తంగా

### ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**కొడకండ్ల:** ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం మండలకేంద్రంలో నిర్వహించే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ పిలుపునిచ్చారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొండ్రాయి, గిర్ని, మైదం చెరువు తండాలు, రామవరం, రామేశ్వరం, పాకాల, కడగుట్టతండాలకు సంబంధించిన బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. రామవరం గ్రామానికి చెందిన ఇందిరకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును రామోజీ అందజేశారు. ఈ ఎంపీపీ జ్యోతి, మార్కెట్ చైర్మన్ రాము, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఆర్‌ఎస్‌ఎస్ కన్వీనర్ వెంకటేశ్వర్‌రావు, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు మధుసూదన్, శిరీష, రాజ్‌కుమార్, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బియ్యం అందజేత



**పాలకుర్తి టౌన్:** మండలంలోని ఈరవెన్ను గ్రామానికి చెందిన రాగుల చంద్రయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలోని నిరుపేదలకు సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. సంస్థ సభ్యులు డాక్టర్ బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు, అనుముల మహేందర్, ఏదునూరి మదార్, తొడుసు మల్లేష్, బిర్రు వెంకటేశ్వర్లు, యార రాజు, అనంతుల పురుషోత్తం, జక్కుల రాజు తదితరులు పాల్గొన్నారు.

**నేలపోగులలో..**

**లింగాలఘణపురం:** మండలంలోని నేలపోగులలో ఇటీవల మృతి చెందిన సముద్రాల శ్రీనివాసు కుటుంబానికి ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. జోగు రాజు, ఆకుల సత్తయ్య, సోమయ్య, కొంరయ్య, ఉప్పలయ్య, చంద్రమౌళి,శేఖర్, రమేష్, శ్రీనివాసు, భాస్కర్, భిక్షపతి పాల్గొన్నారు.

### సీపీఆర్‌పై అవగాహన

**కొడకండ్ల:** ఆకస్మిక గుండెపోటు మరణాలను సీపీఆర్‌తో నివారించే అవకాశం ఉందని వైద్యాధికారి హరికృష్ణ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో పాటు వివిధ శాఖలకు సంబంధించిన వారికి సీపీఆర్‌పై శిక్షణ ఇచ్చారు. ఆకస్మికంగా గుండెపోటుకు గురైనపుడు సీపీఆర్ ఎలా చేయాలనే దానిపై ఆయన ప్రత్యక్షంగా చేసిచూపించి అవగాహన కల్పించారు. ఎంపీపీ జ్యోతి, ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఎంపీడీఓ సురేందర్‌నాయక్, సర్పంచ్ మధుసూధన్, డాక్టర్ ప్రీతి, ఏఎస్సై రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### దారి సౌకర్యం కల్పించాలి

**నర్మెట:** వ్యవసాయ భూములకు వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలి. మాకు వంశపారంపర్యంగా వచ్చిన భూమిని పీఏసీఎస్‌కు మా తాతలు అమ్మారు. దాని వెనకాల గల వ్యవసాయ భూమికి ఇందులోని కందకం గుండానే వెళ్లేవాళ్లం ఇప్పుడు దారిలేదనడం అన్యాయం. మాకు బాట సౌకర్యం కల్పించాలని కొలెపాక మల్లేషం, యాదగిరి, భిక్షపతి, సుధాకర్ సోమవారం తెలిపారు. దారిని తిరిగి పునరుద్ధరిస్తున్న క్రమంలో సొసైటీవారు విమర్శలు చేయడం, అడ్డుకోవడం సరికాదని, అధికారులు న్యాయం చేయాలన్నారు. గడ్డం మల్లయ్య, సురేష్, కొలెపాక లక్ష్మయ్య, ఎల్లయ్య, రమ పాల్గొన్నారు.

### డబుల్ రోడ్డు నిర్మించాలి

**చిల్పూరు:** చిల్పూరుగుట్ట, చిల్పూరు గ్రామాన్ని కలుపుతూ డబుల్ రోడ్డు నిర్మించాలని మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు గుంతల మయంగా ఉండడంతో ఆలయానికి వచ్చే భక్తులతో పాటు మండల కేంద్రంలోని కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బీటీ పునర్ధరణ పనులకు శంకుస్థాపన చేయడం అభినందనీయమే అయినా మండల కేంద్రాన్ని దృష్టిలో పెట్టుకుని డబుల్‌రోడ్డు మంజూరు చేయాలని కోరారు. గట్టయ్య, దేవి తిరుపతిరెడ్డి, లవన్‌కుమార్, రాజేశ్వర్, పరమేశ్వర్, పవన్‌కుమార్, రాజయ్య పాల్గొన్నారు.

### చేయూత

**లింగాలఘణపురం:** మండల కేంద్రానికి చెందిన బోయిని కుమార్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి జారిపడి కాలు విరగడంతో సోమవారం చిన్ననాటి స్నేహితులు 1997 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు రూ.17,111 ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న స్నేహితుడికి సాయం చేయడంతో గ్రామస్తులు అభినందించారు.

# ప్రపంచ పోరాటాలకు దిక్సూచి

- దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో వక్తలు

**దేవరుప్పుల:** దొడ్డి కొమురయ్య తొలి అమరత్వంతో సాగిన తెలంగాణ సాయుధ పోరు ప్రపంచ పోరాటాలకు దిక్సూచిగా నిలిచిందని పలువురు వక్తలు కొనియాడారు. దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. కడవెండిలోని ఆయన స్తూపం వద్ద పలు కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పలు కుల సంఘాల రాష్ట్ర నేతలు తదితరులు నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య మూవీ డైరెక్టర్ సేనాపతి అధ్యక్షతన కేక్‌కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ.. కొమురయ్య తొలి రక్తపు చుక్కతోనే తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం పడిందనీ, నాటి సాయుధ పోరాటంలో 4,000 మంది ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వాతంత్ర్యమని అభివర్ణించారు. నాటి సాయుధ పోరాటం గురించి నేటి తరానికి తెలియజేయడానికి తీస్తున్న ఈ సినిమాలో70 కులసంఘాలను భాగస్వామ్యం చేస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య స్మారక విగ్రహాలు నెలకొల్పి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా పాటుపడుతామని చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మురళీధర్ గుప్తా, ఎంపీపీ బస్వ సావిత్రిమల్లేషం, దొడ్డి కొమరయ్య వారసులు దొడ్డి భిక్షపతి, దొడ్డి సురేష్, తెలంగాణ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కె.జగన్నాథం, బోయ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మీనగా గోపిబోయ, గాండ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతురు లక్ష్మణ్, లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేందర్ పవార్, బాగోతుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకూరు శంకర్, సిద్దుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్, గంగిరెద్దుల రాష్ట్ర అధ్యక్షుడు జిడ్డి కనకయ్య, కమ్యూనిస్టు ఆఫ్ ఇండియా పార్టీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కోతి ఇందిర, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ కార్యదర్శి శ్రీ పరమేశ్వరి, జర్నలిస్టు భూతం లింగయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, పల్ల సుందర్ రామ్‌రెడ్డి, సర్పంచ్ బెల్లినాలీనారెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

**కొమురయ్యకు బీఆర్‌ఎస్ ప్రభుత్వ ఘననివాళి**

దొడ్డి కొమరయ్య జయంతి, వర్ధంతి ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిజమైన ఘననివాళి అని ఎంపీపీ బస్వ సావిత్రి పేర్కొన్నారు. కడవెండిలో దొడ్డి కొమురయ్య జయంతి పురస్కరించుకొని బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘననివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య వారసులను ఘనంగా సన్మానించారు. అనంతరం అధికారిక ఉత్తర్వుల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు ఫ్లెక్సీలకు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు క్షీరాభిషేకం చేశారు.



దొడ్డి కొమురయ్య స్మారకస్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సంఘాల నాయకులు

**జనగామ పట్టణంలో..**

**జనగామ:** పట్టణ కురుమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు బాల్దె మల్లేశం, ప్రధాన కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి కేమిడి ఉపేందర్, ఉపాధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్, బాల్దే సత్తయ్య, మోటే మధు, సహాయ కార్యదర్శులు మంగ సిద్ధులు, జూగంటి మధు, కడకంచి మల్లేష్, గౌరవ అధ్యక్షుడు దేవేందర్, కార్యవర్గ సభ్యులు కర్రి సిద్దులు పాల్గొన్నారు.

**మార్కెట్‌లో...**

జనగామ వ్యవసాయ మార్కెట్‌లో ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం.. దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించారు.

**ఏబీవీ కళాశాలలో..**

జిల్లా కేంద్రంలోని ఏబీవీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ కలువల శ్రీనివాస్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య అమరత్వం బాటలుగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందని అన్నారు.



ఏఎంసీలో నివాళులర్పిస్తున్న చైర్మన్ సిద్దిలింగం

**రఘునాథపల్లి:** మండల కేంద్రంలోని కురుమ సంఘం భవన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పేర్ని రవి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పేరును జనగామ జిల్లాకు పెట్టాలని డిమాండ్ చేశారు.

**కొడకండ్లలో..**

**కొడకండ్ల:** కొడకండ్ల, రామవరం గ్రామాల్లో జీఎంపీఎస్ ఆధ్వర్యంలో కొమురయ్య జయంతి నిర్వహించారు. జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, ఉపాధ్యక్షుడు అశోక్, నాయకులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట:** నాగిరెడ్డిపల్లి, పోచన్నపేటలో దొడ్డి కొమురయ్య జయంతిని నిర్వహించారు. రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, బీఆర్‌ఎస్ నాయకుడు చెంద్రారెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**లింగాలఘణపురం:** మండల కేంద్రంలో దొడ్డి కొంరయ్య జయంతిని మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి, ఎంపీటీసీ భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీశైలం పాల్గొన్నారు.

## అవిశ్వాసానికి నోటీసులు

**రఘునాథపల్లి:** కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గంపై అవిశ్వాసం దిశగా అడుగులు పడుతున్నాయి. డైరెక్టర్ల ఫిర్యాదు మేరకు సోమవారం సభ్యులకు జిల్లా సహకార అధికారి (డీసీఓ) నోటీసులు పంపారు. ఈ నెల 19వ తేదీన అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనుండగా.. బల నిరూపణ చేసుకోవాల్సి ఉంటుంది. మూడేళ్ల క్రితం కంచనపల్లి సహకార సంఘం పాలకవర్గం కొలువు దీరింది. తొమ్మిది మంది డైరెక్టర్లు గత నెల 21వ తేదీన చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ డీసీఓకు లేఖ ఇచ్చారు. ఈ క్రమంలోనే 19న కంచనపల్లి సొసైటీ కార్యాలయంలో జరిగే అవిశ్వాస సమావేశానికి డైరెక్టర్లు అందరూ హాజరు కాగలరని డీసీఓ నోటీసులు పంపించారు.

## కస్తూరిబాలో డీఎస్‌ఓ..

**లింగాలఘణపురం:** మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో సోమవారం డిస్ట్రిక్ట్ సివిల్ సప్లయ్ ఆఫీసర్(డీఎస్‌ఓ) రోజారాణి మధ్యాహ్న భోజనా న్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. అదేవిధంగా సన్న బియ్యం సక్రమంగా అందుతున్నా యా, భోజనం సక్రమంగా పెడుతున్నారా లేదా అంటూ స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణను అడిగి తెలు సుకున్నారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అంటూ విద్యార్థులతో మాట్లాడారు.

## తెలంగాణ దేశానికే ఆదర్శం

**జఫర్‌గఢ్:** సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా ఉండేలా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారని బీఆర్‌ఎస్ జిల్లా ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే రాజయ్య ఆధ్వర్యంలో మండల పరిధి కూనూర్‌లో సోమవారం నిర్వహించిన పార్టీ ఆత్మీయ సమావేశానికి ఎంపీ పసునూరి దయాకర్, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరయ్యారు. కోటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మాదిరిగా దేశాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేసీఆర్.. టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మార్చారని పేర్కొన్నారు. ఎంపీ దయాకర్ మాట్లాడుతూ పార్టీలో విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో మళ్లీ బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మొద్దని ప్రజలను కోరారు. ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు బేబి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు అలవాటు చేసుకోవాలి

- అడిషనల్ డీఆర్‌డీఓ నూరొద్దీన్

**బచ్చన్నపేట:** మహిళలు పొదుపును అలవాటు చేసుకున్నప్పుడే ఆ కుటుంబాలు బాగుపడతాయని అడిషనల్ డీఆర్‌డీఓ నూరొద్దీన్ అన్నారు. స్థానిక రచన సమాఖ్య భవనంలో సోమవారం ఎంపీఎం మురహరి అధ్యక్షతన వీఓఏలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధి 26 జీపీల్లో 48 గ్రామ సంఘాలు, 1,045 చిన్న సంఘాల్లో 11,789 మంది సభ్యులున్నారని చెప్పారు. 2022–23 ఆర్థిక సంవత్సరం స్త్రీ నిధి రుణాల లక్ష్యం రూ.4.28కోట్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకు రూ.5 కోట్లు అందజేసి ముందంజలో ఉన్నట్లు పేర్కొన్నారు. మహిళల జీవనోపాధి కోసం ఇచ్చిన రుణాల వసూలు కూడా 99 శాతం పూర్తయిందని, చాలా మందికి బ్యాంక్ లింకేజీ రుణాలను తక్కువ వడ్డీకి అందించామని చెప్పారు. త్వరలో రబీ సీజన్ ధాన్యం వస్తున్నందున కొనుగోలు చేయడానికి గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. డీపీఎం సమ్మక్క, ఎంఎస్ అధ్యక్షురాలు చైతన్య, కార్యదర్శి విజయశాంతి, కోశాధికారి లత, సీసీలు సందుల నర్సింహులు, సత్యనారాయణ, తిరుమల, విజయలక్ష్మి ఉన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్‌డీఓ నూరొద్దీన్

# ‘కంటి వెలుగు’ను వినియోగించుకోండి

**లింగాలఘణపురం:** గ్రామంలోని ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ జయరాజేశ్వర్ కోరారు. సోమవారం నవాబుపేటలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఎంపీటీసీ సిద్దు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**దేవరుప్పుల :** తెలంగాణ ప్రభుత్వం మారుమూల పల్లె ప్రజలకు కంటివెలుగులు ప్రసాదించడం హర్షణీయమని సర్పంచ్ నాగంపెల్లి బక్కమ్మ మైసస్వారావు అన్నారు. సోమవారం రామచంద్రాపురంలో తలపెట్టిన కంటివెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో శిబిర వైద్యులు మనోజ్, డీఈఓ జావీద్, ఎఎన్ఎం ఇంద్రాణి, పావనీ, హెచ్‌ఎ రాజశేఖర్, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంటు రవీందర్,పంచాయతీ కార్యదర్శి బండ మధు, ఆశ వర్కర్లు అరుణ ,రజిత, కవిత, సైదమ్మ, ప్రేమలత, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

**పాలకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని ఎంపీపీ నల్లా నాగిరెడ్డి అన్నారు. పెద్దతండా(బి)లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నాగిరెడ్డి ప్రారంభించారు.

# అధికారులు తక్షణమే స్పందించాలి

**నర్మెట:** మండలకేంద్రంలోని పీఏసీఎస్ భూమిపై కన్నేసిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపట్టారని సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు జంగిటి అంజయ్య కోరారు. సుమారు నాలుగు దశాబ్దాల నుంచి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పేరున ప్రధాన రహదారివెంట ఉన్న భూమికి వెనకగల భూములను కొనుగోలు చేస్తున్న రియల్టర్లు సొసైటీ భూమిలో నుంచి స్వార్థ ప్రయోజనాలకోసం రోడ్డుతీయడాన్ని ప్రజలు అడ్డుకుంటారని తెలిపారు. రైతులకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. కిసాన్ సెల్ అధ్యక్షుడు చెవుల పరశురాములు, పీఏసీఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, పార్టీ టౌన్ అధ్యక్షుడు కన్నెబోయిన రామకృష్ణ, ఉపాధ్యక్షుడు బండి అశోక్, యూత్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, మల్కపేట ఉపసర్పంచ్ బాల్‌సింగ్, బూస అంజయ్య,బుర్రా రాజుగౌడ్, గడ్డం మల్లయ్య, వాడపల్లి రాజు, ఇరుగు లింగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగం నర్సింహారెడ్డి

# అంగన్‌వాడీలు బాధ్యతగా పనిచేయాలి



జఫర్‌గఢ్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

**జఫర్‌గఢ్/తరిగొప్పుల/జనగామ/పాలకుర్తి/స్టేషన్‌ఘన్‌పూర్/బచ్చన్నపేట/చిల్పూరు/లింగాలఘణపురం/నర్మెట/దేవరుప్పుల/కొడకండ్ల/రఘునాథపల్లి:** అంగన్‌వాడీలు సామాజిక బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జఫర్‌గఢ్ మండల కేంద్రం రైతువేదిక భవనంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐసీడీఎస్ సీడీపీఓ ఫ్లోరెన్స్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ పోషక విలువలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పిల్లల తల్లులకు బహుమతులు అందజేశారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, సర్పంచ్ బల్లెపు నర్సింగరావు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, తరిగొప్పుల, జిల్లా కేంద్రం, పాలకుర్తిలో జరిగిన పోషణపక్షం ముగింపు కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గద్దల పద్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఐసీడీఎస్ జిల్లా సంక్షేమాధికారి జయంతి పాల్గొని మాట్లాడారు. అలాగే పలు మండలాల్లో జరిగిన పోషణ పక్షం ముగింపులో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు.

# సమష్టి కృషి ఫలితంతోనే ఉత్తమ అవార్డు

**దేవరుప్పుల:** మంత్రి దయాకర్‌రావు సహకారంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం, అధికార యంత్రాంగం సమష్టి కృషి ఫలితంతోనే జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు లభించిందని సర్పంచ్ బిల్లా అంజమ్మ పేర్కొన్నారు. సోమవారం కామారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఇటీవల మిషన్ భగీరథ త్రాగునీటీ సరఫరా విభాగంలో సర్పంచ్ బిల్లా అంజమ్మయాదవరెడ్డికి జిల్లా ఉత్తమ, రాష్ట్ర ఉత్తమ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అనుబంధ పాలకవర్గం, అధికార యంత్రాంగానికి ఆమె ఘనంగా సన్మానం చే సి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ బస్వ సావిత్రి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నరేందర్, ఈఓపీఆర్‌డీ సురేష్‌కుమార్, ఎంపీటీసీ జాకీర్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న సర్పంచ్

# అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల

**చిల్పూరు:** నియోజకవర్గంలో అభివృద్ధి ఇక నిరంతర ప్రక్రియగా ఉంటుందని ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. మండల పరిధి వెంకటేశ్వరపల్లె నుంచి చిల్పూరుగుట్ట మీదుగా వెంకటాద్రిపేట క్రాస్ వరకు రూ.3.19 కోట్ల ఎంఆర్ఆర్ నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు పురుద్ధరణ పనుల శిలాఫలకానికి సోమవారం వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు. పల్లెల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు అన్ని రంగాల్లో ప్రగతికోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని చెప్పారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఉప సర్పంచ్ మహేందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, బొమ్మిశెట్టి బాలరాజు, భూక్య రమేష్‌నాయక్, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, రంగు హరీష్, రంగు రమేష్, రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్

# సమస్యల పరిష్కారానికి ప్రజాపోరు యాత్ర

**చిల్పూరు:** ప్రభుత్వంతో పోరాడి ప్రజాసమస్యలను పరిష్కరింపజేయడమే సీపీఐ పోరుయాత్ర ఉద్దేశ్యమని రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితికౌన్సిల్ కార్యవర్గ సభ్యుడు పైస రాములు అన్నారు. సోమవారం పోరుయాత్ర మండల కేంద్రంలోని చిల్పూరుగుట్టకు చేరుకున్న సందర్భంగా రాములు మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి భిక్షపతి, రవి, విజయసారథి, రాజ్‌కుమార్, జువారి రమేష్, సాయన్న, సుగుణమ్మ, వెంకటయ్య, కుమారస్వామి, నర్సయ్య, కొంరయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు కుట్ర**

**పాలకుర్తి టౌన్:** దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు. కేంద్రప్రభుత్వ హామీల అములు కోసం సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పోరుయాత్ర సోమవారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ప్రజలను చైతన్యవంతుల్ని చేసేందుకు ప్రజా పోరుయాత్ర నిర్వహిస్తూన్నట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర నాయకులు విశ్వేశ్వరావు, జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, కె. రాజకుమార్, కర్రె భిక్షపతి, పంజాల రమేష్, ఆది సాయన్న పాల్గొన్నారు.





చిల్పూరు: మాట్లాడుతున్న పైస రాములు

**లింగాలఘణపురం:** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బయ్యారం నుంచి హైదరాబాద్ వరకు చేపట్టిన పోరుయాత్ర సోమవారం మండలంలోని నెల్లుట్ల, కుందారం, కిష్టగూడెం, చీటూరు మీదుగా దేవరుప్పుల మండలం చేరుకుంది. ఈ సందర్భంగా నెల్లుట్ల వద్ద యాత్ర రథసారథి, సీపీఐ రాష్ట్ర నాయకుడు తక్కళ్లపల్లి శ్రీనివాసురావు మాట్లాడారు.

**తెలంగాణ ప్రజలను దగా చేస్తున్న కేంద్రం**

**స్టేషన్‌ఘన్‌పూర్:** ఎన్నికలకు ముందు ప్రజలకు చేసిన హామీలను విస్మరించి తెలంగాణరాష్ట్ర ప్రజలను కేంద్ర ప్రభుత్వం దగా చేస్తుందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పంజాల రమేష్ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపోరు యాత్ర సోమవారం రాత్రి స్టేషన్‌ఘన్‌పూర్‌కు చేరింది. ఈ సందర్భంగా యాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణను దగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదన్నారు.

## వాసవీ వనిత క్లబ్ గెలాక్సీ ప్రమాణ స్వీకారం



**జనగామ:** జనగామ వాసవీ వనిత గెలాక్సీ నూతన క్లబ్ ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో నూతన అధ్యక్షురాలు తొడుపునూరి కవిత, కార్యదర్శి కలకుంట్ల అన్నపూర్ణ, కోశాధికారి వంగపల్లి వనిత, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గందె ఉషలచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వాసవీ క్లబ్ వి105 ప్రతినిధి వంకమామిడి రాజేందర్, డిస్ట్రిక్ట్ గవర్నర్ మానేపల్లి రామారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు గుండా శ్రీనివాస్, రీజియన్ చైర్మెన్ మహంకాళి ఉమామహేశ్వర్, భానురి నర్సింహులు, సురేందర్, బొజ్జ మధుసూదన్, జోన్ చైర్మెన్ గందె వేణు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, సంతోష, నాగేశ్వర్, బిజ్జాల నవీన్, మహంకాళి హరిశ్చంద్రగుప్త, ఐత శ్రీకాంత్, తోడపునూరి ప్రసాద్, బస్స పాండు, కాసాల సంతోష్ కుమార్, పులిగిల్ల కళావతితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ:** టీఎస్జీవోస్ తెలంగాణ యూనియన్ జనగామ టౌన్ క్యాలెండర్‌ను ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్ సోమవారం ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్, జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్, కార్యదర్శి పెండేల శ్రీనివాస్, కోశాధికారి మహమ్మద్ ఆఫీస్, కె. సంపత్‌కుమార్, ఎం. ఉప్పలయ్య ఉన్నారు.

## మూడు రోజుల పాటు శిక్షణ

**దేవరుప్పుల:** ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకూ మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ మిషన్–2 విభాగంపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రవీందర్ సోమవారం తెలిపారు.

## సంక్షిప్తంగా

**రికార్డుల నిర్వాహణ సక్రమంగా ఉండాలి**

**బచ్చన్నపేట:** మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని ఇటుకాలపల్లి పంచాయతీలో రికార్డులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

**షాదీఖానాను ఏర్పాటు చేయాలి**

**స్టేషన్‌ఘన్‌పూర్:** డివిజన్‌కేంద్రమైన ఘన్‌పూర్‌లో ముస్లింల కోసం షాదీఖానాను ఏర్పాటు చేయాలని ముస్లిం కమిటీ మండల నాయకుడు యాకుబ్ పాషా డిమాండ్ చేశారు. షాదీఖానాను ఏర్పాటు చేయాలని కోరుతూ హైదరాబాద్‌లో వక్ఫ్‌బోర్డు సీఈఓ ఖాజామోహినొద్దీన్‌ను స్థానిక ముస్లింలతో కలిసి సోమవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీఈఓను కలిసిన వారిలో షఫి, బాబా, మహబూబ్‌అలీ తదితరులు ఉన్నారు.

**ఉద్యోగుల ఔదార్యం**

**రఘునాథపల్లి:** మరణించిన ఉద్యోగి కుటుంబానికి తోటి ఉద్యోగుల చేయూత అందించారు. జనగామకు చెందిన నాల్గోతరగతి ఉద్యోగి నిరూటి మురళి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సహచర ఉద్యోగులు సోమవారం జనగామలోని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు రూ.11వేల నగదు, 50 కేజీల బియ్యం అందజేసి ఔదార్యం చాటారు.

**పరామర్శ**

**చిల్పూరు:** మండలంలోని రాజవరంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు ఎడ్ల రమేష్ తల్లి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు వెంకటస్వామి, ఎడ్ల మహిపాల్, యాకూబ్, రంగు రవి ఉన్నారు.

**వడ్డెరలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**పాలకుర్తి టౌన్:** వడ్డెర కులస్తులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని వడ్డెర సంఘం నియోజవర్గ అధ్యక్షుడు వల్లపు శ్రీను కోరారు. సోమవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఆ సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వడ్డెరలకు వడ్డెరబంధు ఇవ్వాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.

**ఆర్థికసాయం**



**బచ్చన్నపేట:** మండలంలోని బసిరెడ్డిపల్లిలో విద్యుదాఘాతంతో బండకింది నర్సింహులు మృతి చెందాడు. కాగా, తోటి 2002–03 బ్యాచ్ టెన్త్ స్నేహితులు బాధిత కుటుంబానికి సోమవారం రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. కంటెం మల్లేశం, బాల్ నర్సయ్య, రవి, కరుణాకర్, సిద్దేశ్వర్, సిద్దులు పలువురు పాల్గొన్నారు.

**ఉపాధి కూలి కోసం దరఖాస్తు చేసుకోండి**



**కొడకండ్ల:** గ్రామాల్లో ఉపాధి కూలీలు పని కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ సురేందర్ నాయక్ కోరారు. సోమవారం మండలకేంద్రంలో చేపట్టిన ఉపాధి పని సైట్‌ను ఆయన సందర్శించి మస్టర్ పరిశీలన చేశారు. ఎంపీఓ శ్రీనివాస్, ఎపీఓ కుమారస్వామి, టీఏ యాకయ్య, ఎఫ్ఏ సురేష్ పాల్గొన్నారు.

**చెక్కుల పంపిణీ**

**జఫర్‌గఢ్:** మండలంలోని ఉప్పుగల్లులో రిజర్వాయర్ వల్ల తాటి చెట్లు కోల్పోయిన గీత కార్మికులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.15 లక్షల చెక్కులను ఎమ్మెల్యే రాజయ్య బాధిత గౌడ కులస్తులకు సోమవారం అందజేశారు. అనంతరం గీతా కార్మికుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే రాజయ్య కల్లు తాగడంతో పాటు ఇతరులకు కల్లు పోయి వారిని ఆనందింపజేశారు. ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ బేబి శ్రీనివాస్, సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్యతో పాటు గౌడ సంఘం నాయకులు, కులస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.